పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్
- గొల్లవిల్లిలో కార్యకర్తల సమావేశం


గొల్లవిల్లిలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి విశ్వరూప్

ఉప్పలగుప్తం: గతంలో ఏ ప్రభుత్వం చేయని రీతిలో కుల, మత, పార్టీలకు అతీతంగా ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానిదేనని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. సోమవారం మండలంలోని గొల్లవిల్లిలో ఆయన ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావుతో కలిసి వైఎస్సార్ సీపీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేసిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కార్యకర్తలంతా కలిసికట్టుగా పనిచేసి, సీఎం జగన్ చేసిన మంచిని గడప గడపలో వివరించి మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రి చేయాలన్నారు. ఈ నెల 27న మండలంలోని ఎస్.కొత్తపల్లి గ్రామం నుంచి నియోజకవర్గంలో ఎన్నికల శంఖారావం మొదలు పెడుతున్నామన్నారు. ఈ తరుణంలో కార్యకర్తలంతా రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు మాట్లాడుతూ మంత్రి విశ్వరూప్ అభివృద్ధి ప్రదాత అని, నియోజకవర్గాన్ని గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి పథంలో నడిపించారని కొనియాడారు. ఒక పక్క సంక్షేమం కొనసాగిస్తూ మరోపక్క అభివృద్ధి చేసుకుంటూ నియోజకవర్గంలో ప్రధాన సమస్యలైన రోడ్లు, తాగునీరు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి మంత్రి విశ్వరూప్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గెద్దం సంపదరావు, వైస్ ఎంపీపీ సాదే శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాస్, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు బద్రి బాబ్జి, రాష్ట్ర కార్యదర్శులు దంగేటి రాంబాబు, బొడ్డు నాగేశ్వరరావు, అమలాపురం, పెద్దాపురం నియోజకవర్గ పరిశీలకులు పెన్మెత్స చిట్టిరాజు, చీకట్ల కిషోర్, మండల ప్రధాన కార్యదర్శి పినిపే జయరాజు, వైఎస్సార్ హార్టికల్చర్ బోర్డు సభ్యుడు జిన్నూరి వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు కడిమి చిన్నవరాజు, జొన్నాడ శ్రీదుర్గ, పెయ్యల రాజ్‌కుమార్, యర్రంశెట్టి రామచంద్రరావు, మండల బీసీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు యన మదల పల్లంరాజు, పోతుమూడి కొండబాబు, ఓగూరి విజయ్‌కుమార్, కోటుం లోవరాజు పాల్గొన్నారు.

మొగళ్లమూరులో మేము సిద్ధం


ఫ్యాను గుర్తుపై ఓటేయాలని కోరుతున్న పార్టీ శ్రేణులు

అల్లవరం: సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఓటు వేసే విధంగా బూత్ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలని ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు అన్నారు. మొగళ్లమూరులోని శిరగట్లపల్లిలో సోమవారం మేము సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమంపై జీవీకే చైర్మన్ తిక్కా ప్రసాద్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించి వైఎస్సార్ సీపీకి ఓటు వేసేలా ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ రాయుడు విష్ణు, మండల పార్టీ అధ్యక్షులు కొనుకు బాపూజీ, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కాశి చిరంజీవి, కోరుకొండ చిట్టిబాబు, ఉప సర్పంచ్ మద్దా వినోద్‌రావు, రొక్కాల నాగేశ్వరరావు, చిట్టూరి త్రిమూర్తులు, గెద్దాడ సుబ్రహ్మణ్యం, రొక్కాల నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

నమశ్శివాయం నామినేషన్ దాఖలు


రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేస్తున్న నమశ్శివాయం

యానాం: పుదుచ్చేరిలోని అధికార ఎన్ఆర్ కాంగ్రెస్, బీజేపీ కూటమి పార్లమెంటరీ నియోజకవర్గ అభ్యర్థిగా హోంమంత్రి నమశ్శివాయం సోమవారం తన నామినేషన్‌ను దాఖలు చేశారు. ముందుగా సీఎం రంగసామి, మంత్రులతో కలిసి అప్పాపేయ్ స్వామి దేవాలయంలో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఊరేగింపుగా బయలుదేరి పుదుచ్చేరి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి తరలి వచ్చారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి ఎ.కులొతుంగన్‌కు నమశ్శివాయం తన నామినేషన్‌ను అందజేశారు. ఆయన వెంట సీఎం రంగసామి, ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, బీజేపీ ఇన్‌చార్జి నిర్మలకుమార్ సురేనా, అధ్యక్షుడు సెల్వగణపతి, ఎమ్మెల్యే జాన్‌కుమార్, మంత్రులు, ఎమ్మెల్యేలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

పొన్నాడకు ప్రజలు బ్రహ్మరథం


బక్కివారిపేటలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్


పొన్నాడపై పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలుకుతున్న మహిళలు

కాట్రేనికోన: ఎన్నికల ప్రచారంలో గడప గడపకూ వెళ్లిన ముమ్మిడివరం అసెంబ్లీ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నాడ వెంకట సతీష్‌కుమార్‌కు గెద్దనపల్లి, పోరపేట, బక్కివారి పేట, కొప్పిగుంట గ్రామాల మహిళలు బ్రహ్మరథం పట్టారు. మండల పార్టీ కన్వీనర్ నల్లా నరసింహమూర్తి సారథ్యంలో పార్టీ శ్రేణులతో పాటు ఇంటింటికీ వెళ్లిన పొన్నాడకు మహిళలు పూలు చల్లుతూ మంగళ హారతులు ఇచ్చారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేడ్కర్, అల్లూరి సీతారామరాజుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం సంక్షేమ రాజ్యాన్ని తలపించిందన్నారు. కుల, మత, పార్టీలకు అతీతంగా ఇంటింటికీ లబ్ధి చేకూర్చామన్నారు. ప్రజల కోసం పని చేస్తున్న ప్రభుత్వానికి ప్రతిఒక్కరూ అండగా నిలిచి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్న ప్రభుత్వాన్ని గెలిపించాలన్నారు. ప్రతి ఇంటికీ రక్షిత మంచి నీరు అందించాలనే ధ్యేయంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పల్లెలకు సైతం వైద్యం అందించాలనే తపనతో విలేజ్ క్లినిక్ సెంటర్లు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన పొన్నాడకు కొప్పిగుంట మహిళలు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు నేల కిషోర్, ఏడిది చక్రపాణిరావు, పాలెపు ధర్మారావు, నడింపల్లి సూరిబాబు, సుబ్బు, నాతి సత్యనారాయణ, సంసాని నాగేశ్వరరావు, కొవ్వూరి బుల్లిరాజు, మురళి, మోత అంజి, రామలక్ష్మి, కముజు వెంకట లక్ష్మి, సుబ్రమణ్యం, వనచర్ల వెంకటేశ్వరరావు, బడుగు శ్రీను, తిరుకోటి శాంతి సుధ, నాతి అలివేణి, నల్లా బేబి జానకి తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి పుట్టిన రోజు వేడుకలు


ముమ్మిడివరంలో స్వామివారిని ఊరేగిస్తున్న భక్తులు

ముమ్మిడివరం: ముమ్మిడివరం శ్రీధర్మ శాస్తా అయ్యప్ప స్వామివారి దేవాలయంలో స్వామివారి జన్మ నక్షత్రంను పురస్కరించుకుని సోమవారం స్వామివారి పుట్టిన రోజు వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు పవన్ శర్మ స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. గురుస్వామి పెన్మత్స జగ్గప్పరాజు ఆధ్వర్యంలో స్వామివారి ఉత్సవ విగ్రహాలను పురవీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో పెన్మత్స సీతారాముడు, మహేంద్ర, సరిపెల్ల రామకృష్ణంరాజు, చిట్టిబాబు, రామలింగేశ్వరరావు, వి.చిన్నారావు, జార్జి, రమణ, రవి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గంగమ్మతల్లి ఆలయ ప్రతిష్ఠ


గంగమ్మ తల్లి ఆలయంలో ఎమ్మెల్యే అశోక్ పూజలు


ప్రత్యేక అలంకరణలో దొడ్డి గంగమ్మతల్లి

యానాం: పట్టణంలోని బైపాస్ రహదారిలో కొలువైన దొడ్డి గంగమ్మతల్లి నూతన ఆలయం ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ అల్లవరపు సుబ్రహ్మణ్య దీక్షితావధాని పర్యవేక్షణలో వేదాగమ కిషోర్ కామేశ్వరశాస్త్రి అవధాని బ్రహ్మత్వములో గణపతి పూజ, పీఠపూజ, నవరత్నన్యాసం, యంత్ర, విగ్రహ, శిఖర ప్రతిష్ఠ పూజలు జరిపారు. ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తదితరులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన అన్న సమారాధనకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కోన సూర్యనారాయణ, లక్ష్మి, వీరవెంకట రామచంద్రరావు, భవాని దేవి, కోన సూరిబాబు, సత్యచంద్రావతి, కాటంశెట్టి వెంకటరామ్మూర్తి, కనకదుర్గ, యర్రా జగన్నాథరావు, రజని తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ అధికారులకు శిక్షణ


పోలింగ్ అధికారులకు జరుగుతున్న శిక్షణ

యానాం: వచ్చే నెల 19న పుదుచ్చేరి లోక్‌సభ స్థానానికి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సోమవారం స్థానిక ఎస్ఎస్ఎస్ సమావేశ మందిరంలో పోలింగ్ ఆఫీసర్లకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలో మొత్తం 33 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసిన దృష్ట్యా పోలింగ్ ముందు రోజున, పోలింగ్ రోజున చేపట్టాల్సిన కార్యక్రమాలు, పోలింగ్ అనంతరం ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌కు తరలించడం, భద్రత, ఓటు వినియోగానికి కొత్తగా ఓటు హక్కు లభించిన యువతకు చైతన్యాన్ని కలిగించడం తదితర అంశాలను వివరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మునిస్వామి పాల్గొన్నారు.

ఆనందోత్సాహాలతో హోలీ


అమలాపురంలో హోలీ జరుపుకొంటున్న యువకులు

అమలాపురం టౌన్: ప్రేమ, స్నేహం, ఆప్యాయత, అనురాగంతో అమలాపురంలో హోలీ పండగను ప్రజలు సోమవారం ఆత్మీయ వాతావరణంలో జరుపుకున్నారు. ముఖ్యంగా పట్టణంలో దశాబ్దాలుగా నివసిస్తున్న మార్వాడీ కుటుంబాలు చిన్నా, పెద్దా తారతమ్యం లేకుండా స్నేహభావంతో ఒకరిపై మరొకరు రంగులు చల్లుకుంటూ తమ ఆనందాన్ని పంచుకున్నారు. వసంత రుతువులో పాల్గుణ శుద్ధ పౌర్ణమి రోజున జరుపుకునే ఈ హోలీ సంబరాల్లో సోమవారం ఉదయం నుంచి చిన్నారులు, యువత సందడి చేశారు. గోల్డ్ మార్కెట్, పుల్లయ్య రామాలయం సెంటరు, ముమ్మిడివరం గేటు సెంటరు తదితర ప్రాంతాల్లో వేడుకలు వైభవంగా జరిగాయి.

ఓటు వజ్రాయుధం


ముమ్మిడివరంలో మానవ హారం నిర్వహిస్తున్న ఉద్యోగులు

ముమ్మిడివరం: ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని నోడల్ ఆఫీసర్, సబ్ కలెక్టర్ ఎ.మధుసూదనరావు పిలుపునిచ్చారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్(స్వీప్) కార్యక్రమంలో భాగంగా సోమవారం ముమ్మిడివరం నగర పంచాయతీ కార్యాలయం వద్ద కార్యాలయ సిబ్బంది, మెప్మా సంయుక్త ఆధ్వర్యంలో మానవ హారం, అవగాహన ర్యాలీ నిర్వహించారు. నగర పంచాయతీ కార్యాలయం నుంచి బళ్ల గేటు సెంటర్ మీదుగా లంక తల్లమ్మ గుడి వరకూ ర్యాలీ నిర్వహించి ఓటు హక్కు విలువ గురించి వివరించారు. స్థానిక గాంధీ విగ్రహం వద్ద మానవ హారం నిర్వహించి ప్రజలంతా తమ ఓటు హక్కు వినియోగించుకుని మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

గోదావరి మాతకు పున్నమి హారతి

ఆలమూరు: మండలంలోని జొన్నాడలోని అఖండ గౌతమీ గోదావరి తీరంలో గౌతమీ గోదావరి మాతకు అఖండ పున్నమి హారతి జరిగింది. శోభకృత్ నామ సంవత్సర పాల్గుణ శుద్ధ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రముఖ వేద పండితులు ద్విభాష్యం రవికృష్ణ శర్మ, గొడవర్తి సుగుణ ఆధ్వర్యంలో మహిళ భక్త బృంద సభ్యులు తొలుత స్థానిక శ్రీ, భూ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఊరేగింపుగా గోదావరి చెంతకు చేరుకుని శాస్త్రోక్తంగా మహిళలు ఈ పున్నమి హారతిని చేపట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీజనార్దన భజన మండలి సభ్యుల బృందం గ్రామంలోని వివిధ ఆలయాల్లో విష్ణు, లలిత సహస్ర నామాలు, కనకధార, అష్టోత్తరం, వేద పారాయణ పఠించారు.

క్లుప్తంగా

ఘనంగా చండీ హోమం


చండీ హోమం నిర్వహిస్తున్న పండితులు

ఐ.పోలవరం: ప్రముఖ పుణ్యక్షేత్రం మురమళ్ల వీరేశ్వరస్వామి ఆలయంలో చండీ హోమం ఘనంగా నిర్వహించారు. పౌర్ణమి తిథిని పురస్కరించుకుని సోమవారం ఆలయ అర్చక స్వామి పేటేటి శ్యామల కుమార్ ఆధ్వర్యంలో పలువురు పండితులు భద్రకాళి అమ్మవారికి గణపతి పూజ, చండీ పారాయణ, చండీ హోమం చేశారు. అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

నేడు పశువుల్లంకలో ఎన్నికల ప్రచారం

ఐ.పోలవరం: మండలంలోని పశువుల్లంకలో టీటీడీ బోర్డు సభ్యులు, ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పిన్నంరాజు వెంకటపతిరాజు అన్నారు. ఈ ఎన్నికల ప్రచారానికి ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

పట్టణ లీగల్ సెల్ అధ్యక్షుడిగా అఖిలేశ్వరరెడ్డి


అఖిలేశ్వరరెడ్డిని అభినందిస్తున్న పార్టీ శ్రేణులు

ముమ్మిడివరం: పట్టణ వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడిగా కోన వెంకట అఖిలేశ్వరరెడ్డిని పార్టీ అధిష్టానం నియమించింది. సోమవారం పార్టీ కార్యాలయంలో అఖిలేశ్వరరెడ్డిని పలువురు నేతలు అభినందించారు. ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్, నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్‌కుమార్, వైఎస్సార్ సీపీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర కార్యదర్శి పెన్మత్స చిట్టిరాజు, టౌన్ కన్వీనర్ బొంతు సత్యశ్రీనివాస్, సామంతికుర్తి సురేష్, నాత్రి వీర్రాజు, కోన వెంకట శ్రీనివాసరావు, పళ్ల వీరబాబులు అభినందించిన వారిలో ఉన్నారు.

నేటి సమావేశాన్ని విజయవంతం చేయాలి

అమలాపురం రూరల్: స్థానిక వాసర్ల గార్డెన్‌లో మంగళవారం ఉదయం 10 గంటలకు జరగనున్న పట్టణ వైఎస్సార్ సీపీ కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు సంసాని నాని, మున్సిపల్ వైస్ చైర్మన్ రుద్రరాజు నానిరాజులు పిలుపునిచ్చారు. అమలాపురం పట్టణంలో సోమవారం సాయంత్రం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కార్యకర్తల సమావేశానికి ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో జేఏసీ కన్వీనర్ ఈత కోట శ్రవణ్, కౌన్సిలర్ గొవ్వాల రాజేష్, సుంకర సుధ, దొంగ చిన్న, కల్వకొలను ఉమ తదితరులు పాల్గొన్నారు.

హడలగొట్టిన గోధుమ తాచు


గోధుమ తాచును పట్టుకున్న స్నేక్ క్యాచర్ గణేష్ వర్మ

కాట్రేనికోన: మండలంలోని చెయ్యేరు పంచాయతీ వడ్డివారి పేటలో ఐదు అడుగుల గోధుమ తాచు పాము కనిపించడంతో స్థానికులు హడలిపోయారు. స్నేక్ క్యాచర్ గణేష్ వర్మకు సమాచారం అందించడంతో ఆయన వచ్చి పామును బంధించడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందించిన వెంటనే స్పందించి వచ్చి పామును పట్టుకున్న గణేష్ వర్మను అభినందించారు.

ఉద్యమ నేత గుబ్బలకు ఘన నివాళి

అల్లవరం: ఎస్టీయూ ఉద్యమ నేత గుబ్బల సత్యనారాయణమూర్తి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ ఆయన చిత్రపటం వద్ద సోమవారం నివాళులర్పించారు. మంత్రి విశ్వరూప్‌తో పాటు ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కొనుకు గౌతమి, మండల పార్టీ అధ్యక్షులు కొనుకు బాపూజీ, జీవీకే చైర్మన్ తిక్కా ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, టీడీపీ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి గంటి హరీష్‌మాధూర్, సత్తిబాబురాజు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

నిస్వార్థ సేవలతో ప్రజల్లో గుర్తింపు


ఉద్యోగ విరమణ పొందిన నమశ్శివాయం దంపతులను సత్కరిస్తున్న ఆర్ఏఓ మునిస్వామి

యానాం: ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగులు తాము చేసే నిస్వార్థ సేవల ద్వారా ప్రజల్లో గుర్తింపు పొందుతారని రీజినల్ అడ్మినిస్ట్రేటర్ మునిస్వామి పేర్కొన్నారు. 35 ఏళ్ల పాటు వివిధ శాఖల్లో విధులు నిర్వహించి ఆర్ఏఓ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా ఉద్యోగ విరమణ చేసిన పెసల ఓం నమశ్శివాయ సత్కార సభకు సోమవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆర్ఏఓ మునిస్వామి మాట్లాడుతూ ఉద్యోగ విరమణ వృత్తికే తప్ప సేవా గుణానికి కాదని, నమశ్శివాయం అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలు పొందారని కొనియాడారు. అనంతరం వివిధ శాఖల ఉద్యోగులు, ఆర్ఏఓ సిబ్బంది నమశ్శివాయం దంపతులను దుశ్శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో పీఆర్ఏ కొల్లు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన


ఉపాధి కూలీల మస్టర్లు పరిశీలిస్తున్న ఏపీఓ శ్రీనుబాబు

అల్లవరం: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఎంట్రుకోన పంచాయతీ వెనుక ఉన్న మంచి నీటి చెరువులో జరుగుతున్న పూడికతీత పనులను ఏపీఓ శ్రీనుబాబు సోమవారం పరిశీలించారు. పని ప్రదేశంలో కూలీల మస్టర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏపీఓ మాట్లాడుతూ రూ.9 లక్షల నిధులతో పూడిక తీత పనులు చేపట్టామని, వారం రోజుల్లో పూడిక తీత పనులు పూర్తి చేసి పంచాయతీ వారికి అప్పగిస్తామన్నారు. ఈ పనుల ద్వారా దేవగుప్తం, ఎంట్రుకోన, కోడూరుపాడు గ్రామాల్లోని 3 వేల మంది కూలీలకు ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు. ఏప్రిల్ మొదటి వారం నుంచి మండలంలోని అన్ని గ్రామాల్లో పూర్తి స్థాయిలో ఉపాధి పనులు చేపడతామన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి


మాట్లాడుతున్న ఆర్ఏఓ మునిస్వామి

యానాం: విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని సాధించేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకు సాగాలని రీజినల్ అడ్మినిస్ట్రేటర్ మునిస్వామి పేర్కొన్నారు. సోమవారం స్థానిక వేద పాఠశాల చైర్మన్ గుత్తుల జయరామారావు అధ్యక్షతన జరిగిన వార్షికోత్సవ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే సమాజంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విద్యాశాఖాధికారి పంపన లక్ష్మణ్ ప్రవీణ్, ఎస్ఎస్ఏ ఏడీపీసీ కమిడి ప్రభాకర్, చీకట్ల సత్యనారాయణ, ప్రిన్సిపాల్ అనుపమ తదితరులు పాల్గొన్నారు.

అత్యాధునిక పరికరాలతో గుండెకు చికిత్స


రోగికి ఓసీటీ పరికరం సహాయంతో స్టెంటు వేస్తున్న వైద్యులు

అమలాపురం రూరల్: స్థానిక కిమ్స్‌లో అత్యాధునిక పరికరాలతో గుండెకు విజయవంతంగా చికిత్స నిర్వహించినట్లు మెడికల్ డైరెక్టర్ డాక్టర్ హరికిరణ్ వర్మ తెలిపారు. ఈ నెల 18న అంబాజీపేటకు చెందిన ఓ 57 ఏళ్ల వ్యక్తి ఛాతీ నొప్పితో గుండె వైద్యులు డాక్టర్ అభిషేక్ రవివర్మను సంప్రదించగా గుండెలో రక్తనాళాలు పూడుకుపోయి నొప్పి వస్తున్నట్లు గుర్తించారన్నారు. 22న కిమ్స్ గుండె వైద్య నిపుణులు అభిషేక్ రవివర్మ, గురు కిరణ్, నాగ గణేష్‌లతో కూడిన వైద్య బృందం రోగికి అత్యాధునిక ఓసీటీ పరికరం సహాయంతో రక్త నాళాల్లోకి కెమెరా పంపి గుండె లోపలి రక్తనాళాల దృశ్యాలను తెరపై చూస్తూ స్టెంటు అమర్చారన్నారు. ఈ ఆధునిక పరికరం వల్ల బైపాస్ సర్జరీ చేయవలసిన అవసరం లేకుండా స్టెంట్ వేయడం సాధ్యమైందని కార్డియాలజిస్ట్ అభిషేక్ రవివర్మ తెలిపారు. వైద్యుల పర్యవేక్షణలో పూర్తిగా కోలుకున్న రోగిని ఆరోగ్యంగా ఇంటికి పంపుతున్నామన్నారు.

ప్లాస్టిక్‌తో పర్యావరణానికి నష్టం

యానాం: ప్లాస్టిక్‌తో పర్యావరణానికి తీరని నష్టం కలుగుతుందని, అందుకే ప్లాస్టిక్‌కు బదులుగా కాటన్ సంచులు, పేపర్ కప్పులు, అరటి ఆకులు ఉపయోగించాలని కోరుతూ సోమవారం స్థానిక రీజెన్సీ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ప్రోగ్రామ్ ఆఫీసర్ నరెళ్ల వీరకుమార్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధిత ర్యాలీ నిర్వహించారు. మెట్టకూరు, గణపతి నగర్, ఆదిఆంధ్రాపేట తదితర ప్రాంతాల్లో ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ జరిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మార్తాండ ప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.